


15
నయాపైస

యస్. ఆర్. మూవీస్ వారి

ప్రమీలార్జునీయము

దర్శకుడు

నిర్మాతలు

ఎస్. ఆర్. మూవీస్

సమర్పించు

ప్రహ్లాద

శ్రీ వినాయక విజయము

—: తారాగణము :—

యన్. టి. రామారావు	బి. సరోజాదేవి
కాంతారావు	గిరిజ
రేలంగి	రాజశ్రీ
పద్మనాభం	ఋష్యేంద్రమణి
శోభన్ బాబు	ఛాయాదేవి
బాలకృష్ణ	మీనాకుమారి
మిక్కిలినేని	వాణిశ్రీ
నల్లరామమూర్తి	లక్ష్మి
బి. సీతారాం	చంద్రకళ
బొడ్డపాటి	లక్ష్మీకాంతమూర్తి

డాక్టర్. శివరామకృష్ణయ్య, కోళ్ల సత్యం,
వేళంగి, ఎ. ఎల్. నారాయణ

కథ, మాటలు, పాటలు : పింగళి నాగేంద్రరావు

సినిమా అనుకరణ : యం. మల్లిఖార్జునరావు

యస్. ఆర్. మూవీస్ వారి

ప్రమీలార్జునీయము

శౌర్య సౌకుమార్యాలు మూర్తీభవించిన వీరశృంగార రసాధిదేవత రాణి ప్రమీల.

ఆమె కొలువులో పురుషులకు తావులేదు. అక్కడ అధికారాల్లో వున్నవారందరూ ఆడవాళ్ళే. వారందరూ ధీరవనితలే కాక బ్రహ్మచర్య వ్రతధారిణులు.

ఆ అపూర్వ స్త్రీసామ్రాజ్య పతాక, ఆకాశాన్నంటుతూ యెగరటం చూసి, నారదు డాశ్చర్యచకితుడై, అక్కడి విశేషాలు చూడటానికి ప్రమీల ఆస్థానానికి విచ్చేస్తాడు. ఆ మహారాజ్ఞి సామాన్యులనే కాక అర్జునుని సైతం ధిక్కరిస్తూ పలికిన పరాక్రమోక్తులు విని, అక్కడింక కాలు నిలవక నారదుడు ద్వారకకు వచ్చి, ఆ స్త్రీల అహంకారాతిశయాల్ని అణచటానికని శ్రీకృష్ణుని పురికొల్పటానికి ప్రయత్నిస్తాడు. అక్కడ తన ప్రయత్నం విఫలమవటంతో — ధర్మజుడు అశ్వమేధ యాగం చేస్తున్నాడని విని, అర్జునుణ్ణయినా రెచ్చగొట్టాలని అక్కడకు వచ్చేస్తాడు. అనుకున్నట్లు అర్జునుని ఆత్మాభిమానాన్ని రెచ్చగొట్టి, యాగాశ్వరక్షణకు శ్రీకృష్ణుడు తోడు లేకుండా అర్జును డొక్కడే బయలుదేరేట్లు చేస్తాడు.

అర్జునుడు కర్ణుని పుత్రుడయిన వృషకేతుని, కొంత పరివారాన్ని వెంటపెట్టుకుని, యాగాశ్వం వెంట బయలు దేరుతాడు... దేశదేశాలూ తిరుగుతున్నా ఎవరూ పట్టని యాగాశ్వాన్ని ఘటోత్కచ కుమారుడు పట్టి, వృషాసుర రూపంలో వృషకేతుని ఎదుర్కొంటాడు. తన మాయా బలంతో వృషకేతుని వినువీధికి తీసుకుపోయి విసిరేస్తాడు.

అంతలో అర్జును డక్కడికి వచ్చి, కర్ణపుత్రుని క్రింద పడకుండా రక్షిస్తాడు. ఘటోత్కచ కుమారుడు అర్జునుని తన పితామహుని తమ్మునిగా గుర్తించి విరోధము మాని, అశ్వాన్ని వదలడమేకాక, దాని రక్షణకు తానుకూడా వారితో వెంట బయలుదేరుతాడు.

దారిలో ఏకాంత గంగవద్ద అర్జునుడు లేడిని వేటాడుతూ వచ్చిన లేజన్వనిని ప్రమిలాలను చూసి, ఆమె సౌందర్యానికి, అస్త్రనైపుణ్యానికి ముగ్ధుడవుతాడు. ఆ ధీరుని చూడగానే ప్రమీలకూడ అప్రయత్నంగా ఆకర్షితురాలవుతుంది. అయినా ఆ మహారాజ్ఞి మనస్సు నిగ్రహించుకుని, వెనక్కి మరలుతుంది. కాని ఆమె హృదయంలో అర్జునుని రూపం మాత్రం హత్తుకుపోతుంది.

ధర్మజుని యాగాశ్వం ఆ స్త్రీ సామ్రాజ్యపు పరిసరాల్లోకి రాగానే-నారదుడు తన ఆశయం నెరవేర్చుకోటానికదే తగిన సమయమని, దాన్ని ఆ రాజ్యంలో ప్రవేశించేట్లు చేస్తాడు. తమ రాజ్యంలో అడుగు పెట్టిన అశ్వాన్ని, రాణి ఆదేశానుసారం అక్కడి స్త్రీ సైన్యం బంధించటమేకాక, ఆ అశ్వాన్ని వెంటనంటివస్తున్న వృషకేతాదులను కూడా యుక్తిగా నిరాయుధుల్ని చేసి, చెరసాలల్లో నిర్బంధిస్తారు. అంతేకాక వారి పురుషాహంకారాన్ని పోగొట్టి తమ స్త్రీ జాతి ఆధిక్యాన్ని అంగీకరింప చెయ్యటానికి వారికి 'బుద్ధి శుద్ధి' చెయ్యటం మొదలెడతారు.

యాగాశ్వాన్ని, దానివెంట వచ్చినవారిని యుద్ధం చెయ్యకుండా విడిపించుకోటానికి, ఘటోత్కచ కుమారుడు దర్జు

నునికి ఎన్నో వుపాయాలు సూచిస్తాడు. చివరి కతడే ప్రమీల వద్దకు రాయబారిగా వెళ్ళి, అర్జునుడి పరాక్రమాదులను పొగడి, ఆమెని పాండవులకొప్పించడానికి ప్రయత్నిస్తాడు. కాని ఆ పన్నాగం ఫలించక ఘటోత్కచ కుమారుడు కూడా మంత్ర రహస్యం చెప్పేవరకూ కారాగారంలో నిర్బంధింపబడతాడు.

పట్టుబడిన ఘటోత్కచ కుమారుణ్ణి ప్రమీల ప్రధానమంత్రిణి అయిన మహామాయ 'బుద్ధిశుద్ధి' చెయ్యటానికి పూనుకుంటుంది. ఆమె రాక్షస మాయలే అతడిమీద సాగవు. అతడు వాటికి తిరుగు మంత్రాలను ప్రయోగిస్తాడు. చివరికి మహామాయ తాటకి మనుమరాలని, ఘటోత్కచ కుమారుడు హిడింబి మనుమడని తెలిసిపోయి ఒకరినొకరు గుర్తించుకుని తమ పూర్వ ప్రణయాన్ని కూడా జ్ఞప్తికి తెచ్చుకుంటారు. ఇంతలో ప్రమీల అక్కడకు రావడంతో అతను ఆ ప్రసంగం మార్చి, ఏదో మంత్రం కల్పించి చెప్తాడు. ఆ మంత్రం అర్థం మహామాయకూడా చెప్పలేకపోవడంతో దాని అర్థం చెప్పగలిగిన వారెక్కడున్నా వెంటనే రప్పించమని రాణి మహామాయను ఆదేశిస్తుంది.

ఘటోత్కచ కుమారుడు తన మాయలతో కారాగారం నుంచి తప్పించుకుని అర్జునునిదగ్గరకు వెళ్ళి జరిగినదంతా చెప్తాడు. అర్జునుడు మహామంత్రవేత్తయగు సాధకుని వేషంలో ప్రమీల నగరంలో ప్రవేశిస్తాడు. మహామాయ అతనిని గొప్ప యోగి అనుకుని ప్రమీల అంతఃపురానికి తీసుకు వెళుతుంది.

ప్రమీల ఆ మంత్ర రహస్యాన్ని తెలుసుకోటానికి అర్జునుని దగ్గరకు వస్తుంది. అతడు ఆ మంత్రార్థంతో పాటు

ప్రమీల మనస్సులోని రహస్యాన్నికూడా చెప్తాడు. ఎవరికీ తెలియని ఏకాంతగంగవద్ద జరిగిన సంఘటన అతడు చెప్పటంతో ప్రమీల తత్తరపడి, అక్కడినుంచి ఏదోసాకుతో వెళ్లిపోతుంది.

అంతఃపురంలో వాళ్లందరూ సాధకుని మహిమల్ని చెప్పుకుపోవడం. అక్కడకు వచ్చిన నారదుడు విని అతడెవడో తెలుసుకుందామని వస్తాడు. అతనిని అర్జునునిగా గుర్తిస్తాడు. అర్జునుడు రహస్యాన్ని బయటపెట్టవద్దని కోరుకుంటాడు. అయినా నారదుడు వుండబట్టలేక అర్జునుడు తన యాగాశ్వాన్ని, తనవారిని విడిపించుకోటానికి ఏమి యుక్తులు పన్నుతున్నాడో యేం వేషాలు వేస్తున్నాడో అని ప్రమీలకు అనుమానాన్ని రేకెత్తించి వెళ్లిపోతాడు.

అదివిని ప్రమీల గురుదేవియైన భగవతి సాధకుని శంకిస్తుంది. అతని ప్రవర్తనను గమనిస్తూవుంటుంది. ప్రమీలా మనోరహస్యాన్ని యెరిగిన అర్జునుడు తానువర్తైండే వెలిస్తే ప్రమీల నిరాకరించదనే ఛానంతో, నిజరూపంలో ఏకాంతంగా ప్రమీలను కలుసుకోటానికి బయలుదేరుతాడు. భగవతి అది గమనించి, అర్జునుణ్ణి పాతాళగృహంలోకి త్రోసి వేస్తుంది.

కాని సర్వాంతర్యామియైన శ్రీకృష్ణుడు అర్జునునకు వచ్చిన విపత్తు గ్రహించి తన దైవశక్తితో అతనికి ప్రమాదం రాకుండా కాపాడుతాడు. ప్రమీల వ్యామోహంలో పడివున్న అర్జునుని కర్తవ్యోన్ముఖుని చెయ్యటానికి, తానే ప్రమీలవేషం ధరించి, అర్జునుని కలుసుకోటానికి వస్తాడు.

నిజమైన ప్రమీలే వచ్చిందన్న భావంతో అర్జునుడు ఆమెతో శృంగారలీలలు చెయ్యబోతాడు.

ప్రమీల రూపంలో ఉన్న కృష్ణు డప్పటి కతని నారించి, మర్నాడు రాత్రి చంద్రోదయ వేళ మళ్ళీ కలుసు కుందామని ఆశ కల్పించి అంతర్హితుడవుతాడు.

తన శిబిరానికి వచ్చేసరికి శ్రీకృష్ణు డక్కడకు వచ్చి వుండటం చూసి, అర్జునుడు ఆశ్చర్యపోతాడు. కృష్ణుడతడి ప్రవృత్తి గమనించి హాస్యాలాడతాడు. ఆరాత్రి సంకేత స్థలానికి వెళ్లే బావమరదిని పరియాచకాలు పట్టిస్తాడు. ఇంకా కృష్ణుని యేమార్చి అర్జునుడు బయలుదేరుతాడు. అర్జునుడు ప్రమీలతనను బాగా వలచివచ్చిందనే వ్యామోహంలో వుంటాడు. ప్రమీల చెంతనున్న అధికారిణు లందరూకూడా తమ రాణి నిజంగా ప్రణయ వ్యామోహంలో పడినదని భ్రమించి, తాముకూడా నిర్భయంగా తమకు మనస్సైన మగ వారితో విలాస కేళులకు సిద్ధమవుతారు.

శిబిరానికి వచ్చాక శ్రీకృష్ణుడు అర్జునుని భ్రాంతిని తెలియజెప్పతాడు. కృష్ణుని సహాయం లేనిదే తానేమీ చెయ్యలేనని తెలుసుకొని అర్జునుడు ప్రమీలను వైవసం చేసుకునే ఉపాయం చెప్పమని కృష్ణుని ప్రతిమాలుతాడు. కృష్ణుడు వరవంజిగామారి అర్జునుని చిలకను చేసి, ప్రమీల అంతఃపురానికి తీసుకువెడతాడు. తన పేరును ముద్దుగా పలికే ఆ చిలకను కొనుక్కోటానికి ప్రమీల ముచ్చటపడు తుంది. ఎంత బంగారానికి, ధనానికైనా సరిపోదని ఆ చిలక

తన వ్రేలి వుంగరంతో ఆడుతూండగా ప్రమీల సంతో షంతో తన శయనాగారానికి దానిని తీసుకువెళుతుంది.

ప్రమీల శయనాగారంలో - చిలుకగాఉన్న అర్జునుడు నిజరూపం ధరించి, ఆమెతో శృంగారలీలలు జరుపుతాడు. ప్రమీల అప్రణయ పారవశ్యంలో ఉండగా భగవతివస్తుంది. ఆమె రాగానే అర్జునుడు మళ్ళీ చిలుకగా మారి అంత ర్ధానమవుతాడు.

అర్జునుడు అశ్వాన్ని విడిపించుకోటానికి ఇలా మాయా రూపంలోవచ్చి కపట ప్రేమ నటిస్తున్నాడని అతనివ్యామో హంలో కర్తవ్యాన్ని విస్మరించి స్త్రీ సామ్రాజ్య గౌరవానికి స్త్రీ జాతి అధిక్యతకు అవమానం కలిగించవద్దని భగవతి ప్రమీ లను హెచ్చరిస్తుంది. ప్రమీల హృదయంలో అనురాగం ఆదర్శాలమధ్య సంఘర్షణ చెలరేగుతుంది. భగవతి హెచ్చ రికను త్రోసి పుచ్చలేక స్త్రీ జాతి అధిక్యతను నిరూపించుకో వాలనే ఆదర్శంతో ప్రమీల చివరకు రణభేరి మ్రోగించి అర్జునునిమీద యుద్ధానికి బయలు దేరుతుంది.

అబలలతో యుద్ధానికి దిగవద్దు. అని అర్జునునికి ధర్మ జుని ఆన. అగ్రజుని ఆజ్ఞ తిరస్కరించటానికి లేదు. యుద్ధం చెయ్యనిదే అశ్వాన్ని విడిపించుకునేందుకు లేదు. చివరకు పర స్పరానురాగబద్ధులయిన ప్రమీలార్జునులు ఎలా యుద్ధానికి తల పడతారో! స్త్రీపురుషులలో ఎవరు అధికులన్న దెలా నిరూపిత మయిందో! వారి ప్రేమ పర్యవసాన మేమైనదో - వెండితెరపై చూచి ఆనందించండి.

పాటలు

నెం. 1 పాడినవారు : ఘంటసాల

శ్లోకం॥ సర్వ మంగళ మాంగళ్యే
శివే । సర్వార్థ సాధికే ।
శరణ్యే । త్ర్యంబకే, దేవీ.
నారాయణీ । నమోస్తుతే ।

నెం. 2 పాడినవారు : ఘంటసా

సీ॥ బీభత్స బిరుదమ్ము వెలయించి అంగార
పర్ణుని తురగ సంపదలు గొంటి
కాలకేయాది ముష్కర రాక్షసుల ద్రుంచి
అమర కిరీటినై అలరినాడ
ఇంద్రాది సురలతో ఏకధాటిని పోరి
ఖాండవ వహ్నికి కాన్కనిస్తి
ముక్కంటి నెదిరించి మొక్కవోవక నిల్చి
పాశుపతాస్త్రమ్ము బడసినాడ

గీ॥ ఇన్నియేటికి నారదా । ఎఱుగలేరె ?
గత కురుక్షేత్ర ఘోర సంగ్రామమందు
అమరవరులకె దుర్జయులైన పెక్కు
యోధులను గూల్చు కీర్తి నా ఒకనిదౌట

నెం 3 పాడినవారు : ఘంటసాల

శా॥ బావా క్రొత్తగ జెప్పనేమిటికి, నీ
ప్రజ్ఞావిశేషమ్ము - నీ
పై వాత్సల్యము చేత, ధర్మజుఁడెదో
భాషించె, నీ శౌర్యమున్
నీ వీరప్రభ నేనెఱుంగనొకొ, యీ
నిర్వాహమున్ జేయగా ।
నీవే చాలుదు, వింక ఏల వృధగా
నీ వెక్కసే నర్జునా ।

నెం. 4 పాడినవారు : సుశీల, బృందం

ఓం శక్తి, ఓం శక్తి
జయహే ఆదిశక్తి
జయహే సర్వశక్తి
ప్రపంచమంతా శక్తిమయం-శక్తిమయం
శక్తికి మేమే ప్రతినిధులం
జయహే ఆదిశక్తి
జయహే సర్వశక్తి - ఓంశక్తి ఓంశక్తి ఓంశక్తి.

పౌరుషాలతో ప్రతాపాలతో
పురుషాధిక్యత సాగదనీ - యిక సాగదనీ ॥పౌ॥

స్త్రీలధాటికిక ఎదురే లేదనీ
షుల్లోకములను చాటవలె ॥జయహే॥

ప్రతాపించినా విజృంభించినా
ప్రతియువతీ ఒక ప్రళయ శక్తియనీ - ప్రళయ శక్తియనీ ॥ప్ర॥

ప్రబుద్ధనారీ జయ నినాదముల
నభోంతరాళము నిండవలె ॥జయహే॥

ప్రపంచమంతా శక్తిమయం - శక్తిమయం
శక్తికి మేమే ప్రతినిధులం ॥జయహే॥

నెం. 5 పాడినవారు : ఘంటసాల

ఓహో : మనోజ్ఞ సుందరి - మాట - మాట
అతి ధీరవేగాని - అపురూప రమణివే
జాగ్రత ! జాగ్రత ! జాగ్రత !

నీ సుకుమార శీవికి మురిసి
నీ అనమాన ధాటికి జడిసి
ఎవరి కనులు చెదురునో
నీకు దిష్టి తగులునో !
తరుణీ ! ॥అతి॥

నీ నైగారమే పెలయేటిగా
నీ అనురాగమే సుడిగాలిగా
ఎవడు మూర్ఛ మునుగునో
నీ - మనసు కరుగునో
జవనీ ॥అతి॥

నీ క్రీగంట విరిసిన చూపులు
ఆహా ! ప్రాణాల నొరిపే తూపులే
ఎవరి గుండె లదురునో
నీకు జాలి కలుగునో
రమణీ ॥జాగ్రత॥

నెం. 6 పాడినవారు : లీల

ఉ॥ ధరణి సమస్త రాజకుల దర్పమణంచిన ధర్మరాజె శః,
తురగము నంపె, రక్షణకు, దుర్జయ వీర మహాప్రతాప సు
స్థిరుడగు అర్జునుం డరుగుదెంచెను, పట్టగవచ్చు ఎవ్వరేన్,
పురుషులయందు వీరులగు పోటరులుండిన ధైర్యముండినన్.

నెం. 7 పాడినవారు : లీల

గీ॥ పురుషులందునె వీరులు పుట్టినటుల
వీరములు పల్కు వీరును వీరులౌనా ।
తమను గెల్చెడు వీరులు తరుణులందె
కలరటంచును వారికి తెలియజేయ
పౌరుషముతోడ హయమును పట్టవలదె ।

నెం. 8 పాడినవారు : మాధవపెద్ది, లీల

ఘ.కు : సీ॥ఘన కురుక్షేత్ర సంగ్రామ రంగంబున
చండ ప్రచండుల చెండె నతడు
ప్రమీల: అల కృష్ణ కృపలేక అర్జును డొక్కడే
చెండిన ఒకవీరు చెప్పగలవె ।
ఘ.కు: వ॥ఆ పేర్లు తెలియవనా ? అయితే వినండి.
మూడు కన్నులవాని మోహరంబున గెల్చె ।
నరుడని వినలేదే తరుణులారా ।
మాయ : నరుడని కరుణించి పరమేశు డోటమి
నటియించె ననుమాట నాడె తెలిసె.

ఘ.కు: వ॥ఇలా మాటకు మాటకాదు.
పేరు పేరాక బిరుదుగా బెదరగొట్టు
నట్టి పదిపేర్ల వెలసిన యట్టి ఘనుడు
ప్రమీల: ఆఁ విరటు కొల్వున పేడియై - వెలగ బెట్టె
అవును । తైతెక్కలాటల అతడు ఘనుడే॥

నెం. 9 పాడినవారు: మాధవపెద్ది, పిఠాపురం, స్వర్ణలత, బృందం

ఆడ: చెప్పండి చూద్దాం మీ తెలివీ
తరికిట తోం - తిరికిట తోం - తత్తోం - ధిత్తోం

మగ: మీరేమిటో మీ బిగువేమిటో
మీకూ మాకు తగువేమిటో

ఆడ: అదే।
చెప్పండి చూద్దాం మీ తెలివీ
గణగణతోం, గిణగిణతోం, తత్తోం, ధిత్తోం

మగ: ధిధినకు, ధిధినకు. ధింధింధింధింనకు

ఆడ: జంతరిత, జంతరిత. జంజంజంతరిత.

మగ: ఒకరిని ఒకరం కొసుకొంటూ
ముఖాముఖీగా చూస్తుంటే
ఆ॥ మీలో కలిగే సలపల యేమో
తెలుసా అయి అయి అమ్మాయిలూ ॥చెప్పండి॥

ఆడ: వాదం మీతో చేయాలంటూ
ఎదురు బదురుగా వుండాలంటూ - ఉంటుంది
ఆ॥ యెదురుగ వుంటె కోపం తాపం
అదేమి ఒయి ఒయి అబ్బాయిలూ ॥చెప్పండి॥

మగ: ధిధినకు - ధిధినకు, ధింధింధింధింనకు

ఆడ: జంతరిత, జంతరిత, జంజంజంతరిత

మగ: అదే అదే మరి ప్రేమంటే
అదే అదేలే మా మహిమంటే
ఆ॥ మేమిక మిమ్ముల ప్రేమించనే వలె
తెలుసా అయి అయి అమ్మాయిలూ ॥చెప్పండి॥

అత : అయ్ ! ప్రేమించే అధికారం మాదై
ప్రేమింపబడుటకు మీరాగ్గితేనే
ఏం మనకూ వందీ కుదిరేది
తెలుసా ఓయి ఓయి అబ్బాయిలూ

అత, మగ : చెప్పండి చూద్దాం మీ తెలివి
గణగణతోం, గిణగిణతోం, తత్తోం, ధిత్తోం
ఆ తరిగిడతోం, తిరిగిడతోం, తత్తోం, ధిత్తోం
ఆ గణగణతోం, గిణగిణతోం, తత్తోం, ధిత్తోం
ఆ తరిగిడతోం, తిరిగిడతోం, తత్తోం, ధిత్తోం

నెం. 10 — పాడినవారు : సుశీల

మాయా ప్రమీల:సరి క్రొత్త కన్నెనోయి
చేరవింత కూడదోయి
పైపైకి రాకు రాకోయి ॥సరి॥
నీకు పాటీ నాకు పోటీ
చాటుగా జిలిబిలి జాబిలి
చేసేనులే జాలము
సూటిగా నీపై, నాపై
వేసేనులే గాలము
ఇదీ నయమేలే, కానీలే, పోనీలే ॥సరి॥

అర్జున : ఆహా ! అపర మోహిని

మాయ ప్రమీల: బావా ! మహామభావా ! ఆగు ఆగు
నిన్ను చూసి - నన్ను చూసి
కిలకిలా నవ్వుతూ
తారలు మూగేనులే చల్లగా
బిలబిల నావసి వలపులు
రేగేనులే కొల్లగా
ప్రేమ అదేలే - ఏదోలే - పోనీలే ॥సరి॥

నెం 11 పాడినవారు : మాధవపెద్ది, స్వర్ణలత

ఘ.కు: భామభామ కొకబావగారినీ
బావబావ కొకభామామణినీ
బ్రహ్మదేవుడే సృష్టించాడూ
బ్రహ్మదేవుడే జతచేశాడు

మహా. మాయ; ఆ ! ఆహా

ఘ.కు : ఇంకా వినూ :

బావలు వలదని మంకుపట్టుతో
భామలు కూర్చుంటే, ఓ భామలు కూర్చుంటే
విధి విలాసముగ ప్రేమ మారుతం
రయ్ - రయ్ - రయ్ - అని వీచింది

మహా. మాయ: రుయ్ - రుయ్ - రుయ్ అని భామలు రేగి
బావల వడిలో వాలారు.

ఘ. కు : ఆ ! చూశారా మరి !
భామభామ కొకబావగారినీ
బావబావ కొకభామామణినీ
బ్రహ్మదేవుడే సృష్టించాడు
బ్రహ్మదేవుడే జతచేశాడు
హై చెలగాటం
హై బులపాటం - హై చెలగాటం - హై బులపాటం
హైహైహై... ...

నం. 12 పాడినవారు : జమునరాణి, బృందం

కురవంజి: రిరిరీ జాజిరి - రిరిరీ జాజిరి - రిరిరి జాజిరి
వై వైవై వై వోయ్ !
ఓ హోయ్ - హోడ్ - హోయ్
జాజిరి జాజిరి జాజిరివోయ్
జాజిరి చిలకా జాజిరీ
ఓయ్ వన్నె చిన్నెలా కన్నె పడుచులు
వన్నైన ఆడపడుచులు, ఆడపడుచులు, చాల గడుసులు
ఏమదుగుతారమ్మ మా చిలకగ్నానం
ఇంకేమదుగుతారమ్మ మాచిలకవైనం
ఓ-హోయ్ - హోయ్ - హోయ్ ॥జాజిరి॥

ఆడసైనికులు: ఈ వేషమేమిటి ! నీ జాజిరేమిటి !
అహా తళుకు బెళుకు కులుకు లొలుకు చిలుక ఏమిటి !
కుర: వద వద చిలుకా
చిలుక. గిలిగిలిం - గిలిగిలిం
ఆడసైనికులు: ఆ ! అంటే !
కురవంజి: వై-వై-వై
ఓయ్ అమ్మలక్కలూ చెమ్మచెక్కలూ
పక్కి బాసనే తెలియలేరా

సైనికులు: ఉహూ ! ఉహూ !
కుర: ఆ ! జేజెమ్మ కూతురు చల్లగ చూస్తే
చిలక పెళ్ళటా మీకు మేలటా ॥జాజిరి॥

సైనికులు: చిలకేమిటి దాని పెళ్లేమిటి ?
దాని పెళ్లేమిటీ ! మాకు మేలేమిటీ
ఓయమ్మ జేజెమ్మ కూతురేమిటీ !
కుర: వదవద చిలకా

చిలక. వసుమతి. ప్రమీల కుర: ఆ : ఆ :
కుర: ఆ : అహావిన్నారుగా ముద్దుగుమ్మలా
రాణి కోసమే చిలకనోము
చిలకకోసమే రాణి నోము
మీరు చూసేరు మీరు మెచ్చేరు
రాణికాడ మా చిలక విద్దెలు ॥రాణి॥

నెం. 13 పాడినవారు : ఘంటసాల

అర్జు : నిను నీసిగ్గులె ముంచివేయు కొలదిన్, నీలోని శృంగార మె
ల్లను, పొంగారి ప్రవాహమై పొరలి, లీలా వీచికాడోలలా
లనతో, హాయిగ నూచివైచె మది ఏలా యింక చెర్లాటముర్,
నను నీదాసుని, స్వేచ్ఛ ఏలుకొనవే, నాదానవై ప్రేయసీ.

నెం. 14 పాడినవారు : సుశీల

ప్రమీల : నిను చూసీ చూడగనె పరవశము
నిను వీడి వీడగనె విరహము
నిను చూసి చూడగనె పరవశము
విసిరిన చూపె విరిశరమైన
కసిరిన మనసే కరిగిపోయిన ॥విసిరిన॥
నిలువను లేక - మరువనులేక
కలవరమాయె కదా ॥నిను॥
విరసము జూపే బాలామణినే
వరించు సాధన విజయుడనైన ॥విరసము॥
బొననలేక - కాదనలేక
కలవరమాయెకదా ॥నిను॥

నెం 15 పాడినవారు : ఘంటసాల

ప్రణయ సౌగంధికము - నిత్య పరిమళమ్ము -
నిత్య యౌవన మానందనిధి ప్రియాంగ
నకు ప్రియుండిచ్చె, ప్రేమ కానుక - పరిగ్ర
హించిననె, జన్మఫలము, సిద్ధించు రమణి !

నెం. 16 పాడినవారు : ఘంటసాల

అర్జు : ఘన దేవాసుర వీరులన్ ప్రబల సంగ్రామం బులం దోర్చి ని
ల్చినవాడీ విజయుండు, యుద్ధములు కేళిప్రాయముల్ గా, జయం
బన నాదేయని యింత నమ్మకము, వృధా యాసం బిదేలా, అనిన్
నిను నీ దైన్యము చూడజాల, నిక శాంతిం జెందుమా ! కోమలీ !

నెం. 17 పాడినవారు : లీల

ప్రమీల: అఖిల సంగ్రామ రంగములందు వలెనె
శత్రువుల జూచి నీధృతి జారినపుడు
ఎన్నొ కుటిలు పన్ని గెల్పించు ఘనుడు
కృష్ణుడిట లేడెయని భీతిజెంది
జాలి నటియించు యుక్తులు సాగవింక.

శ్రీ సత్యనారాయణ ప్రింటింగు వర్క్సు, (ఫోన్ 506) విజయవాడ-1.

ఛాయాగ్రహణ దర్శకులు : రవికాంత్, రహిమాన్
బుక్ బులే

సంగీత దర్శకుడు : పెండ్యాల నాగేశ్వరరావు

కళ : మాధవపెద్ది గోఖలే, ప్రభాకర్

నృత్యం : పసుమర్తి కృష్ణమూర్తి,
హీరాలాల్

శబ్దగ్రహణ దర్శకుడు : వి. శివరాం B.A. B. Sc.

ఎడిటింగ్ : ఎస్. యస్. ప్రకాశం

కెమేరా సంచాలకుడు : కె. సాంబశివరావు

రికార్డిస్టు : బి. వి. రమణ L.C. &

మేకప్ : పీతాంబరం రామదాసు,
నాగేశ్వరరావు, నీరాజు,
భద్రయ్య, నారాయణ,
సత్యం వెంకటరత్నం

స్టిల్సు : ఎం. సత్యం (జైహింద్ స్టూడియోస్)

అసోసియేట్ దర్శకుడు : కె. ఎ. ఎల్. నారాయణ

నిర్మాణ నిర్వాహకుడు : యం. యల్. ప్రసన్నం

ప్లే బాక్ : ఘంటసాల, మాధవపెద్ది,
పిఠాపురం, సుశీల, లీల,
జమునారాణి, స్వర్ణలత, వసంత

పద్య సంగీతం : పి. సూరిబాబు

స్టూడియో : వాహిని

లేబొరేటరీ : విజయ లేబొరేటరీస్

By V. D. S. Sundaram

దర్శకుడు : యం. మల్లిఖార్జునరావు

నిర్మాతలు : ఆదిబాబు, నాగమణి

